4 పేజీలు 7 నయాపైసలు ANDHRA JANATHA

200158

HYDERABAD REGD. NO. H. 634

PUBLIC RELATIONS & PUBLIC INFORMATION ANDHRA PRADESH, HYDERABAD
NEWSPAPER RECORDS
COPY

అక్రమ వలసదారులపై కాల్పులు జరపాలని యోచన

కొలంబో, డిసెంబర్ 24

అక్రమంగా వలస వచ్చేవారు సింహళంలో ప్రవేశించే టట్లు దు గాని, తప్పించుకు పోవడానికి ప్రయత్నించి నప్పుడుగాని కాల్చివేసే అధికారం ఉందా అన్న విషయంలో చట్టాన్ని పరిశీలించి, సలహా ఇవ్వ వలసిందిగా సింహళ ప్రభుత్వం అటార్నీ జనరల్‌ను కోరింది. ఈ విషయాన్ని "సిలోన్ డైలీన్యూస్" పత్రిక నేడు వెల్లడించింది.

ఆంధ్రజనత

హైద్రాబాద్, శుక్రవారం 25-12-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 181

OLDHAM
ఓల్డామ్ బ్యాటరీలు
త్వరగా స్టార్ట్ అవడానికి చాలాకాలం మన్నడానికి
సౌత్ ఇండియాలో ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు
ది సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్,
20, జనరల్ పేటర్స్ రోడ్, మద్రాసు-2
టెలిఫోను: 81127
తంతి: Dieselage
2318 TG

పట్టణ ప్రజలలో సాంఘిక దృక్పథం పెంపొందించటం అవసరం

నగర గోష్ఠిలో సహకార మంత్రి శ్రీ మెహదీనవాజ్ జంగ్ సూచన

హైద్రాబాద్, డిసెంబర్ 24

కేవలం సాధనసంపత్తి కనుగుణ్యంగా అవసరాలను కుదించుకోవడం, అవసరాల కనుగుణ్యంగా సాధన, సంపత్తి చేకూర్చుకోవడం మాత్రమే గాక, సాంఘిక, వైజ్ఞానికాభివృద్ధిని సాధించడం కూడా ప్రణాళికల ప్రధాన లక్ష్యమని పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాల గోష్ఠిని ప్రారంభిస్తూ రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహదీనవాజ్ జంగ్ అన్నారు.

ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్ అధ్యర్యాన పబ్లిక్ గార్డెన్స్‌లోని జ్యూబిలీహాలులో నేడు ప్రారంభమైన యీ గోష్ఠి నాలుగు రోజులు జరుగుతుంది.

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, గవర్నర్ భీమసేన్ సచార్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు యీ గోష్ఠికి సందేశాలు పంపారు.

పారిశ్రామిక యుగ ఫలితంగా పట్టణాలుపుట్టుకవచ్చినాయనీ, పారిశ్రామిక విస్తరణతో పాటు, అదరాబదరా ఒక పద్ధతిక్రమంలేకుండా పట్టణాలు పెరిగి పెంపొందాయనీ, నేడు పట్టణాలు అభివృద్ధి అంటే ప్రధానంగా గృహవసతి, పౌర సౌకర్యాలు ముఖ్య పాత్ర వహిస్తున్నాయనీ గోష్ఠిని ప్రారంభిస్తూ రాష్ట్ర సహకార మంత్రి అన్నారు.

వారింకా యిలా ఉపన్యసించారు:

"పట్టణ సమాజ వికాస కార్యక్రమంలో తొలుదొలుత గృహ వసతి, కనీస పౌర సౌకర్యాలు, మంచి నీరు, విద్యుచ్ఛక్తి, డ్రెయినేజి లాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. కాలంతో పాటు మన భావాలు, కోరికలుకూడా మారుతుంటాయి. తల దాచుకోడానికి ఒక ఇల్లు అనే రోజులు పోయినాయి. అన్ని ఆధునిక సౌకర్యాలు గల మంచిఇండ్ల కోసం ఇపుడు మనంతహతహలాడుతాం. కేవలం మంచి నీటి బావుల మాటను వదలి పరిశుభ్రమైన కుళాయినీరు, విద్య, వైద్యం, వివాహానికి పార్కులు, ఇతర పౌర సౌకర్యాలు కావాలని కోరుకుంటున్నాం. ఇట్లు ఈనాడు పట్టణ సమాజాభివృద్ధి బదులు ఒకవిధంగా పట్టణాల అభివృద్ధినే కోరుకుంటున్నాం.

"సమాజ వికాసమంటే కేవలం పౌర సౌకర్యాలు చేకూర్చడంగాని, జీవన ప్రమాణాన్ని పెంచడం కాని కాదు. అంతకంటెను అది విశిష్టమైన కార్యక్రమం. కేవలం పౌరసౌకర్యాలే పట్టణ సమాజ వికాస లక్ష్యమైతే, ఎలాంటి

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ ఎల్.ఎన్. గుప్త ప్రసంగం

గోష్ఠి డైరెక్టర్ శ్రీ ఎల్ ఎన్ గుప్త ప్రసంగిస్తూ సమాజాభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచటానికి పట్టణ జనాభాను 50 వేల మంది కలయినట్లుగా విభజించాలన్నారు.

పట్టణాభివృద్ధి సమస్యలు బహుముఖమైనవి. గృహవసతి, శానిటేషన్, ఉద్యోగకల్పన, ప్రజారోగ్యం, సాంస్కృతిక విడోర సౌకర్యాలు ఇవన్నీ కల్పించటం అవసరం అని ఆయన అన్నారు.

ఈ విషయంలో వచ్చే యేడుదేశంలో కొన్ని నమూనా పథకాలు ప్రారంభించవచ్చునని, కొన్ని మునిసిపల్ కార్పొరేషన్‌లు ఈ పథకాలను చేపట్టాలని శ్రీ గుప్త సూచించారు. పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమం తృతీయ ప్రణాళికాంతం నాటికి పూర్తికావాలని ఆయన అన్నారు.

ఈగోష్ఠి అందరికీ ఆమోదయోగ్యం అయ్యే ఒక పథకాన్ని రూపొందించగలదని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ వాహబుద్దీన్ మంత్రిని, ప్రతినిధులను ఆహ్వానించారు

రెండవ క్రికెట్ టెస్ట్‌లో ఆస్ట్రేలియాపై ఇండియా గెలుపు

కాన్పూర్, డిసెంబర్ 24

ఇక్కడ జరుగుతున్న రెండవక్రికెట్ టెస్ట్‌లో ఇండియా ఆస్ట్రేలియాజట్టును 119 పరుగుల తేడాతో ఓడించినది.

ఇంకా 227 నిమిషాల వ్యవధి ఉన్నదనగా ఆట ఐపోయినది.

ఇండియా జట్టుకు రామ్‌చంద్ కెప్టెన్ జీవితంలో కెల్లా ఇదే సంతోషకరమైన దినమని ఆయన విలేఖరులతో అన్నారు. 1956 వ సంవత్సరం నుంచి జరిగిన క్రికెట్ టెస్ట్‌లలో ఇండియా గెలవటం ఇదే మొదలు.

ఇండియా జట్టు గెలుపొందగానే ఆట చూడటానికి వచ్చిన ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసారు. ఇండియా జట్టు ఆటస్థలం చుట్టూ తిరుగుతూ ప్రజలకు దగ్గరగా తిరుగుతుండగా వారిపై అసంఖ్యాకంగా పూలమాలలు విసరబడ్డాయి.

సికింద్రాబాద్ నగరం ఓటర్ల జాబితాలు

పురపాలక సంఘం ప్రకటన

సికింద్రాబాద్, డిసెంబర్ 24

సికింద్రాబాద్ పట్టణంలోని 24 వార్డులకు చెందిన ఓటర్ల జాబితాలు ప్రజలు చూచుకొనుటకుగాను ఈ క్రింది స్థలాలలో ఆఫీసు సమయాలలో లభిస్తాయని పురపాలక సంఘం నేడొక పత్రికా ప్రకటన చేసింది. పురపాలక సంఘం కార్యాలయం, కుమ్మరిగూడా లోని పురపాలకసంఘంచికిత్సా కేంద్రం, రాష్ట్రపతి రోడ్డులోని పురపాలక సంఘం గ్రంథాలయాలలో ప్రజలు వీటిని చూచుకొనవచ్చును.

ప్రేలుడు ప్రమాదంలో 24 మంది మృతి

బెల్కమ్, అరెంజ్ ఫ్రీస్టేట్, డిసెంబర్ 24

నిన్న ఇక్కడ ఒక బంగారం గనిలో ప్రేలుడు ప్రమాదం జరిగిన ఫలితంగా 24 మంది మరణించారు

కావేరీ ప్రాంతంలో నూనెగనుల అన్వేషణ

కేంద్ర మంత్రి శ్రీ మాలవీయ వెల్లడి

అహమ్మదాబాద్, డిసెంబర్ 24

కావేరీనదీ ప్రాంతాలలో నూనె గనుల కోసం సహజ వాయువుల కమిషన్ సర్వే జరిపిస్తున్నట్టు కేంద్ర గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు ఇక్కడ వెల్లడించారు.

దేశంలో నూనె గనుల అన్వేషణ కార్యక్రమాలకుతోడ్పడ గలమని అనేక విదేశ నూనె సంస్థలు ముందుకు వస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

గుజరాత్ ప్రాంతంలో నూనె గనులు ఉన్నట్లయితే, నూనె శుద్ధి కర్మాగారం స్థాపించ బడగలదని కూడా ఆయన తెలియ జేసారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము,
హైదరాబాద్
1960 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు
స్టాల్ హోల్డర్స్ అందరూ తమ తమ స్టాల్సును, 1959 డిసెంబర్ 30వ తేదీ నాటికల్లా ఆక్రమించు కోవాలి. లేని పక్షంలో స్టాల్సును గాని, స్థలాలనుగాని తగు రీతిలో ఉపయోగించుకోడానికి ఎగ్జిబిషన్ కమిటీ సర్వహక్కులు కలిగి ఉంటుంది.
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనట్టి శ్రీ సంజీవరెడ్డిగారు 1960 జనవరి 1వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రధాని (శ్రీ) నెహ్రూ అలహాబాద్ చేరిక

అలహాబాద్, డిసెంబర్ 24

ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం శాంతినికేతన్ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ మూడు రోజులు గడుపుతారు.

విమానాశ్రయంలో పెక్కు మంది కాంగ్రెస్ కార్యకర్తలు, జిల్లా అధికారులు ఆయనకు స్వాగతమిచ్చారు.

ప్రధాని నెహ్రూ విమానం దిగుతుండగా నగర మేయర్ ఆయనకు పూలమాల వేసి స్వాగతం చెప్పారు.

నగరంలో అనేకచోట్ల ప్రధాని రాక సందర్భంగా అర్చీలు నిర్మించారు.

అల్జీరియా-ట్యునీషియా సరిహద్దులలో తీవ్రపోరాటం

ట్యూనిస్, డిసెంబర్ 24

అల్జీరియా- ట్యునీషియా సరిహద్దులలో భారీయెత్తున పోరాటం జరుగుతున్నట్టు అల్జీరియన్ జాతీయ వాదులు ఇక్కడ ప్రకటించారు.

సరిహద్దులలో విద్యుచ్ఛక్తి సహాయంతో రక్షణ ఏర్పాట్లు చేసారు.

సమితి అధ్యక్ష పదవికి పోటీ

ఐర్లండ్ నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 23

వచ్చే సంవత్సరం ఐక్యరాజ్యసమితి అధ్యక్షస్థానానికి జరిగే ఎన్నికలో ఐర్లండు పోటీ చేయగలదని శాశ్వత ప్రతినిధి ఫ్రెడరిక్ హెచ్‌బోలండ్ నేడు ధృవ పరిచారు. ఇంతకు ముందు ఈ అధ్యక్ష పదవికి కమ్యూనిస్టురాజ్యమైన జకోస్లావేకియా ప్రతినిధి మోసెక్ పోటీ చేయనున్నట్లు గత వసంతకాలంలోనే ప్రకటించి, ఐక్యరాజ్య సమితికి తొలి కమ్యూనిస్టు అధ్యక్షుడు అనిపించుకోవాలని ఆశించారు. సమితి సంఘాలలో ప్రధానమైన ధర్మకర్తృత్వ సంఘం అధ్యక్షులుగా ఐర్లండు ప్రతినిధి బోలండ్ గతసంవత్సరం విశేష అనుభవము గడించడమే గాక, పలువురి అభిమానాన్ని కూడా చూరగొన్నారు.

సికింద్రాబాద్, డిసెంబర్ 24

సికింద్రాబాద్ కార్పొరేషన్ సమావేశం డిసెంబర్ 30వ తేదీ సాయంకాలం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

ప్రాచీన సంప్రదాయాలకు, ఆధునిక విజ్ఞానానికి మధ్య సమన్వయం

శాంతి నికేతనంలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

శాంతినికేతన్, డిసెంబర్ 24

నూతన ప్రపంచ వైఖరులతో ప్రాచీన సాంప్రదాయ తత్వాన్ని సమ్మిళితం చెయ్యడం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు విశ్వ భారతి విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసాన్నిస్తూ, అన్నారు. మితవాద తత్వం, సాంప్రదాయ సిద్ధమైన కృషి, జీవనాలు ప్రజలను నొక్కి పెట్టి బంధకాలుగా పరిణమించాయని ప్రధాని విమర్శించారు.

నిశ్చలమైన సాంఘిక, ఆర్థిక వ్యవస్థలలో దేశం ఎటువంటి అభివృద్ధి సాధించ లేక పోయిందనీ, ఈ అణు యుగంలో విల్లమ్ములతో మనం పోరాడ లేమనీ ఆయన అన్నారు.

ప్రపంచ చరిత్రలోనూ, మన దేశాభివృద్ధి కార్యక్రమాలలోనూ ఉద్రేకపూరితమైన దశలో మనం ఉన్నామని ఆయన అన్నారు. ఈ దశలో చైతన్యం కలిగిన ఆలోచనలుండాలనీ, సుసిక్షితమైన మేధాశక్తి, సాధ్యమైన శారీరిక శక్తి, వస్తుతావసరాలని ఆయన అన్నారు. చొరవతో కూడిన వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి నేటి ప్రధానావసరాలని కూడా ఆయన అన్నారు. ఈ తత్వమే జీవాన్ని ముందుకు కొని పోగలదనీ, ప్రజలపైనా, దేశంపైనా తనకు ఎక్కువ విశ్వాసం ఉందనీ ఆయన అన్నారు.

భారతీయులలో అంతర్గతంగా ఉన్న మహత్తర శక్తి యుగయుగాలుగా వారి మనుగడకు కారణమైందని తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఆప్పుడప్పుడు మనం హీనస్థితికి దిగజారినా ఒకరికి లొంగిపోవడం ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు. భారత దేశం భవిష్యత్తులో తనకు విశ్వాసం ఉందనీ, కష్టించి, ఎక్కువకష్టించి పని చెయ్యవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. నానాటికి పెద్దదౌతున్న ఆధునిక జీవితం సవాలును ఎదుర్కొనుచున్న మనం ఈ యుగంలోసంభవించిన శాస్త్రీయ, సాంకేతికాభివృద్ధులను విస్తరించడం సంభవం కాదనిఆయనఅన్నారు ప్రస్తుతం మనదేశంలో సంభవించిన బ్రహ్మాండమైన భావవిప్లవంప్రజల మనస్సులలో సంచలనాన్ని కలుగజేస్తున్నదని కూడా ఆయన అభిప్రాయ పడ్డారు.

ఈ యుగ పరివర్తనకు వెలిగా ఉన్న వ్యక్తి వికసించడం కష్టమనీ, శరవేగంతో సాగిపోతున్న జాతీయ అభివృద్ధి కార్యక్రమాలతో సంబంధం లేనట్లయితే దేశం కాని, వ్యక్తి కాని వికసించడం అసంభవమనీ ఆయన అన్నారు.

ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఏ దేశమూ పూనుకొన నంతటి కష్టతరమైన కార్యక్రమనిర్వహణ బాధ్యత ను భారతదేశం నిర్వర్తిస్తున్నదనీ, కోట్లాది ప్రజలకు ఉత్తమ జీవనస్థితిని సాధించడమే ఈ మహత్తర కార్యక్రమమనీ ఆయన అన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో ఉన్న ఇబ్బంది ఆర్థికమైనది కాదనీ, సాంప్రదాయసిద్ధమైన జీవన విధానంతో పెనవేసుకొనిపోయి, కాలాను గుణంగా మారడం వీలు కాని విషయంగా ప్రజలు పరిగణించడమే మనం ఎదుర్కొన వలసిన పెద్ద ఇబ్బందనీ ఆయన అన్నారు

యంత్రాలను మానవుడు నిర్మించాడు కాని మానవుణ్ణి యంత్రాలు సృష్టించలేదన్న విషయాన్ని వారు మరచిపోయారని కూడా ప్రధాని అన్నారు. అందువల్ల చైతన్యవంతమైన దృక్పథాన్ని మనం అవలంబించడం అవసరమని ప్రధాని అన్నారు. అయితే భారత రైతులు ప్రజలు అనుకుంటున్నంత మితవాదులు కారని తాను భావిస్తున్నాననీ, వీరితో వ్యవహరించే

(మిగతా 4 వ పేజీలో)

'నాయకత్వ సమస్యపై పత్రికా ప్రకటనలు చేయటం తగదు'

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, డిసెంబర్ 24

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ సమస్య గురించి కాంగ్రెస్ వాదులు కాని, ఇతరులు కాని పత్రికలలో ప్రకటనలు చేయరాదని పి.సి.సి. అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

ఒక పత్రికా ప్రకటనలో శ్రీ రంగారెడ్డి ఇలా అన్నారు:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ సమస్యకు సంబంధించి కొందరు కాంగ్రెస్ వాదులు, ఇతరులు జారీ చేసిన ప్రకటనలను నేను పత్రికలలో చూచాను నాయకుని ఎన్నుకోవటమనేది కేవలం పార్టీ ఆంతరంగిక సమస్య గనుక, పత్రికలలో ప్రకటనలు చేయటం వల్ల ప్రయోజనం ఉండదు. పైగా అలాటి ప్రకటనలు చేయవలసిన అవసరంలేనేలేదు. అలాటి ప్రకటనలవల్ల ప్రయోజనం లేక పోగా పెద్ద నిర్ణయాలు గైకొనటానికి అవసరమైన ప్రస్తుత ప్రశాంత వాతావరణానికి భంగంకలిగే ప్రమాదం ఉన్నది. గత మూడేళ్ళలో వివిధ సమస్యలపై అత్యంత సుహృద్భావ పూరితమైన వాతావరణంలో, పరస్పరాభిప్రాయలను సంపూర్ణంగా అర్థం చేసుకొని ఏకగ్రీవ నిర్ణయాలు గైకొనే గౌరవం మన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ దక్కినది. ఈసారి కూడా నాయకత్వ సమస్యపై ఏకగ్రీవ నిర్ణయం గైకొనబడగలదని నాకు ఆశ ఉన్నది అందుకు ప్రస్తుత ప్రశాంత వాతావరణాన్ని సంరక్షించటానికి కృషిచేయటం ప్రతి కాంగ్రెస్ వాది విధ్యుక్త ధర్మం.

"అందుచేత నాయకత్వ ఎన్నిక సమస్య గురించి పత్రికా ప్రకటనలు చేయవద్దని మిత్రులకు, ప్రత్యేకించి కాంగ్రెస్ వాదులకు, ఎన్నిక ఏకగ్రీవంగా జరగటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

మాజీ వైస్రాయి లార్డ్ ఇర్విన్ మృతి

లండన్, డిసెంబర్ 23

మాజీ భారత వైస్రాయ్, మాజీ బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి లార్డ్ హాలిఫాక్స్ 78 వ ఏట నేటి రాత్రి తమ నివాస గృహంలో మృతి నొందారు.

గాంధీ- ఇర్విన్ ఒడంబడిక అనే పేరుతో మహాత్మా గాంధీజీతో బ్రిటిష్ ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికకు ఈయనే సూత్రధారి.

కార్మిక మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

కార్మిక మంత్రులు 16 వ సమావేశం వచ్చే జనవరి నెల 8,4 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

పరిశ్రమలలో క్రమ శిక్షణ నిబంధనలు, పబ్లిక్ రంగానికి కార్మిక చట్టాలను వర్తింప జేయటం మొదలైన విషయాలపై సమావేశం చర్చ జరుపుతుంది.

భిలాయ్‌లో ఉక్కు కడ్డీల మిల్లుకు ప్రారంభోత్సవం

రాయపూర్, డిసెంబర్ 24

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో కడ్డీల మిల్లును సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ప్రారంభోత్సవం చేసారు.

దేశంలోని పెక్కు రోలింగ్ మిల్లులు రెండు లక్షల టన్నుల మేరకు భిలాయ్ కడ్డీల కోసం ఆర్డర్లు పంపినవి.

తిను బండారాల అమ్మకం

రైల్వే బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

రైళ్ళలో రైల్వేశాఖ అధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఆహార, ఫలహార సౌకర్యాలను ఇతర స్టేషన్లకు విస్తరింప చెయ్యరాదని రైల్వే బోర్డు నిర్ణయించింది. అయితే ఈ సౌకర్యాలను కలుగజేస్తున్న కంట్రాక్టర్లు తృప్తికరంగా ప్రయాణికుల అవసరాలను తీర్చలేనప్పుడు ఆ స్టేషన్లలో ఈ సౌకర్యాలను సమకూర్చే బాధ్యత బోర్డు నిర్వహిస్తుంది.

టెలి ప్రింటర్ల కర్మాగారం

ఐవియా, డిసెంబర్ 24

భారత దేశంలో టెలిప్రింటర్, టెలిగ్రాఫ్ పరికరాల నిర్మాణానికి ఒక ఫ్యాక్టరీ స్థాపించే సందర్భంలో పరిశీలన జరుపవలసిందని విదేశీ సంస్థయైన ఆలిడెట్టే కంపెనీని ప్రభుత్వం అహ్వానించింది. ఈ ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరం ఉత్పత్తి ప్రారంభింపగలదని ఆ కంపెనీ నేడొక ప్రకటన చేసింది. ఈ ఫ్యాక్టరీ భవనానికి సంబంధించిన ప్లాన్లు రచించబడుతున్నాయనీ, అవసరమైన యంత్రాలను కంపెనీయే తయారు చేయగలదనీ ఆ కంపెనీ ప్రకటించింది.

ప్రేలుడు ప్రమాదం

రాయపూర్, డిసెంబర్ 24

నదినిసున్నపు రాయి గనులకు ప్రేలుడు పదార్థాలను తీసుకు వెళుతున్న ఒక జీపుకారుకు ప్రమాదం సంభవించిన ఫలితంగా కారుతన్నుతై డ్రైవర్ మరణించాడు.

సరిహద్దులపై దురాక్రమణ మూర్ఖత్వానికి నిదర్శనం

చైనా వైఖరిపై శ్రీ మీనన్ తీవ్ర విమర్శ

బెంగుళూరు, డిసెంబర్ 24

"మన పొరుగు రాజ్యం మూర్ఖత్వంతో, తెలివితక్కువతో స్నేహవిరుద్ధంగా" మన సరిహద్దులపై దురాక్రమణకు పూనుకున్నదని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ విమర్శించారు. అయితే దురాక్రమణ దారులను ఎదిరించి సరిహద్దులపై సార్వభౌమత్వాన్ని కాపాడుకొనగల శక్తి ఈ దేశానికి ఉందని ఆయన ఉద్ఘాటించారు.

ఏ విధంగా చూసినా ఈ ఆక్రమణ వల్ల క్లిష్ట పరిస్థితి ఏర్పడలేదని ఆయన అన్నారు. ఒక విధంగా చూస్తే ఇది మన సరిహద్దులపై సవాలనీ, దీనివల్ల దేశంపై చెప్పుకొనతగిన భారం మోపబడిందనీ, ఈ భారాన్ని స్థిరనిశ్చయంతో, సృష్టవైఖరితో ఎదుర్కొనాలనీ ఆయన అన్నారు.

కేవలం సైనిక బలం వల్ల దేశానికినిజమైన రక్షణ లభించదనీ, క్రమ శిక్షణతో పూర్తి మద్దతును ప్రజలు ప్రభుత్వానికి చిన్నప్పుడే రక్షణ సాధ్యం కాగలదని ఆయన అన్నారు. ప్రస్తుతం రేకెత్తిన ఉద్రేకాలను క్రియాత్మక చర్యలుగా పరివర్తన చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ సేన విషయంలో ప్రజలు సంతృప్తికరంగా ముందుకు రావడం లేదనీ, ఇటువంటి విషయాన్ని కేవలం ఆర్థిక దృక్పథంతో చూడరాదనీ, ఈ సైన్యంలో కావలసినంత మంది చేరేటట్లు చూడడం అందరి విధి అని శ్రీ మీనన్ అన్నారు.

భారతదేశం ఎటువంటి దురాక్రమణకూ తలొగ్గదనీ, చివరకు అన్ని సమస్యలనూ సమాలోచనలద్వారా పరిష్కరించుకొనడం తప్పనిసరి కనుక కాల నిర్ణయం లేకుండా ఈ చర్చలను భారత ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆయన అన్నారు. సమాలోచనలకు ముందుగా భూభాగాలను స్వాధీనం చెయ్యాలంటే భారత ప్రభుత్వం అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు.

బెంగుళూరు పురపాలక సంఘం చేసిన పౌర సన్మాన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ మీనన్ ఈ విధంగా అన్నారు

రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

పెకింగ్‌లో భారత రాయబారి శ్రీ జి పార్థసారథి భారత ప్రభుత్వంతో సమాలోచనల నిమిత్తం నేటి రాత్రి ఇక్కడికి వచ్చారు. తాము ఈ దేశంలో ఎంత కాలం ఉండేది తెలియదని ఆయన అన్నారు.

స్వీడన్‌లో సహకార సంస్థలు

ఎర్లాండర్ వివరణ

మధుర, డిసెంబర్ 24

స్వీడన్ ఆర్థిక వ్యవస్థలో సహకార సంస్థలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని స్వీడిష్ ప్రధాన మంత్రి శ్రీ తేజ్ ఎర్లాండర్ నేడు యిక్కడ అన్నారు.

ఉత్పత్తిదార్లు, వినియోగదార్లు కూడా సహకార సంస్థలను స్థాపించుకుంటారనీ, ప్రస్తుతం నిర్మించబడుతున్న గృహాలలో కనీసం మూడవ వంతైనా సహకార సంస్థల ద్వారా నిర్మించబడుతున్నాయనీ, పాలను కొనుక్కొనే ప్రతి ఒక్కరూ సహకార సంఘాల ద్వారానే కొనుక్కుంటారనీ ఆయన తెలియజేశారు.

స్వీడన్‌లో అమ్మబడే వస్తువులలో 85 నుంచి 95 శాతం సహకార సంస్థల ద్వారానే జరుగుతాయని ఆయన వివరించారు.

ఇంజనీరింగ్ సమస్యలపై పరిశోధనా పథకాలు

24 లక్షల డాలర్ల సహాయం

మద్రాస్, డిసెంబర్ 24

దేశంలో ఇంజనీరింగ్ సమస్యల పరిశోధనా కేంద్రాలను 24 లక్షల డాలర్ల ఖర్చుతో స్థాపించే పథకాల విషయంలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంస్కృతిక సాంఘిక సంస్థకూ, భారతదేశానికీ మధ్య త్వరలో ఒడంబడిక జరుగగలదని ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ మాల్కం ఆదిశేషయ్య నేడిక్కడ వెల్లడించారు.

విద్యుచ్ఛక్తి ఇంజనీరింగ్ పరిశోధనా పథకాలకు 17 లక్షల డాలర్లు (75లక్షల రూపాయలు), మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధనా పథకాలకు 7 లక్షల డాలర్లు (సుమారు 22 లక్షల రూపాయలు) ఉద్దేశించబడినవని ఆయన అన్నారు. ఈ పరిశోధనా కేంద్రాలు బెంగుళూర్, భోపాల్, దుర్గాపూర్‌లలో నెలకొల్పబడగలవని ఆయన అన్నారు.

అఖరి మూడు రోజులు!
జెమినీ సర్కస్
(ప్రాచ్య దేశాలలో ఖ్యాతి గాంచినది)
ఇప్పటి నుండి కొత్త ఆకర్షణీయమైన ఐటమ్సు గలవు.
గోషామహల్ స్టేడియం - హైదరాబాద్
ఫోన్ నెం: 5728
ప్రతి రోజు 2 ఆటలు: 6-30, 9-30 గం॥
శని, ఆదివారాల్లో మ్యాటినీలు: మధ్యాహ్నం 3-30.

వికారినామ సంవత్సరం
శుక్రవారం.డిసెంబర్, 25, 1959
మార్గశిర బహుళ దశమి
దశమి మః 12-28
చిత్త ఉః 8-1
వర్జ్యం మః 1-20 తెల్లవారు మః 2-51 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

శుక్రవారం, డిసెంబర్ 25, 1959

పన్నుల ఎగవేత

పన్నుల ఎగవేత సమస్యపై త్యాగి కమిటీ సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినది.

మన దేశంలో పన్నుల ఎగవేత ప్రొఫెసర్ కాల్డార్ చెప్పినంత ఘోరంగా లేకపోయినప్పటికీ తీవ్రంగా మాత్రం ఉన్నట్టు ఈ నివేదిక వల్ల తెలుస్తున్నది.

ఈ పన్నుల ఎగవేతను నివారించటానికి కమిటీ అనేక సిఫార్సులు చేసినది. అందులో కఠినమైన శిక్ష విధించాలని, ఫలానా వారు పన్నులు ఎగవేశారన్న విషయాన్ని బాగా ప్రచారం చేయాలని, పన్నుల వసూళ్ళ పద్ధతిని సులభతరం చేయాలని అన్నవి ముఖ్యమైనవి.

ఇంత భారీ యెత్తున పన్నులు ఎగవేయ గలగటానికి ఒక కారణం ప్రస్తుత ప్రత్యక్ష పన్నుల చట్టాలు చాలా క్లిష్టంగా ఉండటమేనని కమిటీ అభిప్రాయ పడింది. చట్టం ఇలా క్లిష్టంగా ఉన్న కారణంగా చాలా సందర్భాలలో పన్నులు ఎగవేయాలని లేదా పన్నుల నుంచి తప్పించుకోవాలని ఉద్దేశ్యం లేకుండానే చట్ట నిబంధనలు సరిగా అర్థం కాక అనేక మంది పన్నులు చెల్లించటం లేదు. అలాగే అధికారుల తప్పేమీ లేకుండానే అనేక మంది అమాయకులు అవస్థలకు గురి అవుతున్నారు. త్యాగి కమిటీ సూచించినట్టు చట్ట నిబంధనలను సులభతరం చేసినట్టయితే పన్నుల ఎగవేత కొంత వరకు తగ్గటమే గాక అనేక మందికి అనవసర బాధ తప్పుతుంది.

అంతేగాక పన్ను వసూలు చేసే అధికారులు తమ దృష్టి నంతా బుద్ధిపూర్వకంగా పన్నులు ఎగవేసే వారిపై కేంద్రీకరించి అలాటి వారికి వ్యతిరేకంగా గట్టి చర్యలు గైకొనటానికి వీలు చిక్కుతుంది.

బుద్ధిపూర్వకంగా పన్నుల ఎగవేతను నిరోధించటానికి కమిటీ రెండు ముఖ్యమైన సిఫార్సులు చేసినది. ఒకటి కఠినమైన శిక్ష విధించటం, రెండవది ఫలానా వ్యక్తి నేరం చేశాడని బాగా ప్రచారం చేయటం. పట్టుబడిన పక్షంలో కఠినమైన శిక్ష విధిస్తారన్న భయం పన్నుల ఎగవేతను నిరోధించటానికి చాలా వరకు తోడ్పడుతుందనటంలో సందేహం లేదు. అయితే తాము పన్నులు ఎగవేస్తున్నట్టు కనిపెట్టగల యంత్రాంగం, సామర్థ్యం ప్రభుత్వానికి ఉన్నదని, దొంగ లెక్కల వల్ల లాభం ఉండదని ప్రజలకు తెలిసినప్పుడే ఈ భయం అనుకొన్న ఫలితాలనిస్తుంది. ఈ చర్య ఎంతో జాగ్రత్తగా ఆలోచించి తీసుకోవలసినది.

లేని పక్షంలో అమాయకులు శిక్షకు గురి కావటం, అధికారులు పన్ను వసూళ్ళకు స్వస్తి చెప్పి కోర్టులపెంట తిరగవలసి రావటం సంభవం.

పై సిఫార్సులను అమలు పరచటం ద్వారాను, తగు శిక్షణను ఇచ్చి ప్రభుత్వ యంత్రాంగం సామర్థ్యాన్ని పెంచటం ద్వారాను పన్నుల ఎగవేతను చాలా వరకు నిరోధించవచ్చు. అంతేకాని కమిటీ సూచించినట్టు బ్యాంకులు, భీమా కంపెనీలు తమ ఖాతాదారుల వ్యాపారానికి సంబంధించినవివరాలను ప్రభుత్వానికి తెలియజేయటానికి పూనుకొన్నట్టయితే దానివల్ల పన్నుల ఎగవేతను నిరోధించటం మాట ఎలా ఉన్నా బ్యాంకులు భీమా కంపెనీల వ్యాపారం దెబ్బతినటం మాత్రం తప్పదు. అలాగే సంవత్సరానికి నాలుగు స్టేట్ మెంట్లు సమర్పించాలన్న సూచన కూడా వ్యాపారులకు చాలా ఇబ్బందిని కల్గిస్తుంది.

కమిటీ తన నివేదికలో ధర్మకర్తృత్వ సంస్థలను గురించి కూడా కొన్ని సిఫార్సులు చేసినది. పన్నులు చెల్లించకుండా తప్పించుకోటానికి చాలా మంది బూటకపు ధర్మకర్తృత్వ సంస్థలను సృష్టించి చట్ట నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారన్న మాట నిజమే. ఇలాటి సంస్థలలో ఏది సదుద్దేశంతో ప్రారంభించినది, ఏది కాదనే విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, అక్రమ సంస్థలపై కఠిన చర్యలు గైకొన్నట్టయితే ఎవ్వరూ వద్దనరు. కాని, అలాటి చట్టాల కారణంగా ధర్మ సంస్థల అస్తిత్వానికి భంగం కలగ కుండా తగు చర్యలు గైకోవటం మాత్రం అవసరం.

భారత - నేపాల్ సంబంధాలు

సుదృఢం కాగలవనే ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

రానున్న సంవత్సరాలలో భారత దేశం, నేపాల్ సంబంధాలు మరింత దృఢతరం కాగలవనే ఆశాభావాన్ని ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, నేపాల్ ప్రతినిధి సభ అధ్యక్షులు శ్రీ కృష్ణప్రసాద్ ఉపాధ్యాయ నేడిక్కడ ప్రకటించారు. భారత దేశానికి విచ్చేసిన నేపాల్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం గౌరవార్థం శ్రీ రాధాకృష్ణ యిచ్చిన విందు సందర్భంగా వారీ భావాలు వ్యక్త పరిచారు.

నేపాల్ దేశస్థులు స్వాతంత్ర్య ప్రియులనీ, తమ స్వాతంత్ర్య సంరక్షణకు ఎంతటి త్యాగాలకైనా నేపాలీయులు వెనుకాడరనీ శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

నేపాల్, భారత దేశాలు రెండూ బాగా బలపడాలనే ఆశాభావాన్ని వెలిబుచ్చుతూ చరిత్ర శరవేగంతో పరుగెత్తుకు పోతోన్నదనీ, బద్ధకస్తులు, బలహీనులు, అనిశ్చితుల పట్ల చరిత్ర పవిత్రం కనికరం చూపదనీ శ్రీ రాధాకృష్ణ అన్నారు. ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వున్నంత కాలం, ప్రజాస్వామ్యంలో ఓటర్కు నిజమైన స్వాతంత్ర్యం లేదనీ, అందువల్లనే ప్రతి వ్యక్తికీ ఆర్థికాభివృద్ధి అవకాశాలు తగినంతగా వుండాలనీ శ్రీ రాధాకృష్ణ అన్నారు.

కేంద్ర మంత్రిని తొలగించాలని కోరుతూ ప్రదర్శనలు

కలకత్తా, డిసెంబర్ 23

శరణార్థులకు పునరావాసం సమస్యను పరిష్కరించజాల నందుకు కేంద్ర పునరావాస శాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నాను పదవిలో నుంచి తొలగించాలని కోరుతూ రెండు వేల మంది శరణార్థులు నేడిక్కడ ప్రదర్శనలు జరిపారు.

న్యూయార్క్, డిసెంబర్ 21

అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ స్పెయిన్ వెళ్ళినందుకు నిరసనగా ఇక్కడి స్పానిష్-అమెరికన్లు నేడు స్పానిష్ కాన్సులేట్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

ఇండియా విదేశ సహాయ అవసరాలు

యేటా 100 కోట్ల డాలర్లు ఉంటుందని శ్రీ బి. కె. నెహ్రూ సూచన

న్యూయార్క్, డిసెంబర్ 23

వచ్చే పది, పన్నెండు సంవత్సరాలలో భారతదేశానికి అవసరమయ్యే విదేశ సహాయం యేటా సుమారు 100 కోట్లు ఉండగలదని భారత ఆర్థిక వ్యవహారాల కమిషనర్ జనరల్ శ్రీ బి. కె. నెహ్రూ అంచనా వేశారు.

అమెరికన్ ఓవర్సీస్ ప్రెస్ క్లబ్ లో ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ తృతీయ పంచవర్ష ప్రణాళిక వ్యయం 2,100 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇందులో నుంచి 1,600 కోట్ల డాలర్లు పన్నుల ద్వారా, రుణాల ద్వారా, పొదుపు ద్వారా సంపాదించ గలమని ఆశిస్తున్నామని, సుమారు 500 కోట్ల డాలర్లు తక్కువ కగలవని అన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలలో ప్రస్తుతం సాధించిన అభివృద్ధి రేటు వారికి సంతృప్తికంగా ఉండజాలదని, అందుకని ఆర్థికాభివృద్ధి రేటును పెంచించటం అవసరమని ఆయన అన్నారు. అందుకే తృతీయ ప్రణాళిక రెండవదానికన్న పెద్దదిగాను, ఉత్తమమైనదిగాను ఉండాలని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

భారత, తూర్పు జర్మనీ మధ్య వర్తకం

కొత్త ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

భారత, తూర్పు జర్మనీ దేశాలమధ్య వర్తకం,చెల్లింపులకు సంబంధించి జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ వ్యాపార ప్రతినిధివర్గం నాయకుడు ఎరిక్ రెనైసేన్, భారత ప్రభుత్వ వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఆర్. ఎఫ్ ఇల్లాన్సీల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. ఈ కొత్త ఒప్పందం 1960 జనవరి 1 వ తేదీ నుంచి మూడు సంవత్సరాల పాటు అమలులో వుంటుంది.

మామూలుగా ఎగుమతి అవుతున్న ఇనుము, మాంగనీసు ఖనిజాలూ, తేయాకు, కాఫీ గింజలూ, సుగంధ ద్రవ్యాలూ, జీడిపప్పు, వస్త్రాలూ, రెడీ మేడ్ దుస్తులకు తోడు జనపనార ఉత్పత్తులూ, జనపనార సంచులూ, కొబ్బరి నార ఉత్పత్తులూ, చేతి తయారీ వస్తువులూ, క్రీడా సామగ్రి, డబ్బాలలో నిలవచేసిన పళ్లూ, పండ్ల ఉత్పత్తులూ, పాదరక్షలు, ఉన్ని, పట్టు వస్త్రాలూ, ప్లైవుడ్, శీతలీకరణ యంత్రాలను కూడా భారతదేశం తూర్పు జర్మనీకి ఎగుమతి చేస్తుంది.

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ నుంచి భారతదేశానికి ప్రధానంగా మరమగ్గాలు తోకూడిన జవుళియంత్రాలూ, ముద్రణ యంత్రాలూ, యంత్ర పనిముట్లూ, పూర్తిగా అమర్చిన యంత్ర సముదాయాలూ, ముడి ఫిల్ము, సున్నిత పరికరాలూ, దృక్శాస్త్ర పరికరాలూ, ఎరువులూ మొదలైనవి దిగుమతి అవుతాయి.

ఈ కొత్త ఒప్పందం క్రింద ఉభయ దేశాల మధ్య వ్యాపారం గణనీయంగా పెరుగుతుంది.

కరీంనగర్ పరిషత్ ఉపాధ్యాయ సంఘం

కరీంనగర్, డిసెంబర్ 20

కరీంనగర్ పరిషత్ ఉపాధ్యాయ సంఘానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు ప్రారంభోత్సవం జరిపారు. ప్రభుత్వోపాధ్యాయ సంఘ పరిషత్ శాఖ కరీంనగరం అధ్యక్షులు శ్రీ జి. తిరుపతిరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసంలో ఉపాధ్యాయులు తమ కార్యదక్షతలను సక్రమంగా నిర్వర్తించాలనీ, పరిషత్ స్థాయిలో వారి సమస్యలను పరిష్కరించుటలో తమ పూర్తి సహకారం ఉండగలదని అన్నారు.

ఈ సంవత్సరం కొరకు క్రింది కార్యవర్గం ఎన్నుకొన బడినది: శ్రీ జి. తిరుపతిరెడ్డి అధ్యక్షుడు, శ్రీ యుతులు శ్రీహరి, సీతారారావు ఉపాధ్యక్షులు, శ్రీ డి. మల్లేశం కార్యదర్శి, శ్రీయుతులు గంగారెడ్డి, పి. కిష్టయ్య సంయుక్త కార్యదర్శులు, మురళయ్య కోశాధికారి.

ప్యాస్ పోర్టులు లేకుండా ప్రయాణాలు

లండన్, డిసెంబర్ 28

సరియైన ప్యాస్ పోర్టులు లేని కారణం చేత బర్మింగ్ హామ్ లో పైదు చేయబడిన ఆర్గురు సిక్కులను నేడు స్వదేశానికి పంపి వేయటం జరిగింది. లండన్ విమానాశ్రయంలో వారిని పారిస్ వెళ్ళే విమానంలో ఎక్కించి పంపించారు.

వెనుకబడిన దేశాల ప్రజలకు సహాయం

ఐసెన్ హోవర్ క్రిస్టమస్ సందేశం

వాషింగ్టన్, డిసెంబర్ 23

సుఖంగా ఉన్న దేశాలు వెనుకబడిన దేశాలలోని పేద ప్రజలకు సహాయం చేయటానికి దీర్ఘకాల కార్యక్రమాలను ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ నేడు తమ క్రిస్టమస్ సందేశంలో విజ్ఞప్తి చేశారు.

ఇండొనీషియాలోని విదేశ వ్యాపారులపై నిషేధాలు

విదేశాంగమంత్రి పరిశీలన

జకార్తా, డిసెంబర్ 28

ఇండొనీషియా అంతటా గ్రామసీమలో విదేశీయుల వాణిజ్య, వ్యాపారాలపై ప్రభుత్వం ఇటీవల విధించిన నిషేధం పశ్చిమ జావా గ్రామసీమలో ఎలా అమలు జరుగుతున్నదీ పరిశీలించడానికి విదేశాంగ మంత్రి వచ్చే నెలలో స్వయంగా పశ్చిమ జావా గ్రామసీమలో పర్యటించనున్నట్లు ఇండొనీషియా విదేశాంగ శాఖ కార్యాలయం నేడు ప్రకటించినది.

విదేశీయ వ్యాపారులందరిని, తమ వ్యాపారాలను, ఇండ్లను వదలి వెళ్ళవలసిందిగా సైనికాధికారులు ఉత్తరువు చేశారు. ఈ ఉత్తరువులు సక్రమంగా అమలు జరిపించే విషయమై విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రత్యేక శ్రద్ధ వహించనున్నారు.

ఇండొనీషియా గ్రామసీమలో యీ విదేశీ వ్యాపారులు ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారని పైనాలోని ఇండొనీషియా రాయబారి ఒక కరపత్రం ప్రకటించినట్లు అధికార వార్తా సంస్థ అంటారా నేడు వెల్లడించినది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం పాశ్చాత్య ఆయుధ బలగాల అండతో డచ్ సామ్రాజ్య వాదులు తిరిగి ఇండొనీషియా పాలకులుగా అడుగు పెట్టిన సమయంలో ఇండొనీషియా జాతీయ హృదయాన్ని అవమాన పరుస్తూ ఈ విదేశీ వాణిజ్య, వర్తక వర్గాల వారంతా డచ్ సామ్రాజ్యపాలకులకు జోహారు లర్పించారని కూడా అంటారా వార్తా సంస్థ తెల్పుతోంది.

గ్రామసీమ నుంచి వెళ్ళగొట్టబడుతున్న యీ విదేశీ వ్యాపారులను జనాభా ఎక్కువై క్రిక్కిరిసిపోతున్న రాజధాని నగరం జకార్తాకు రానివ్వరనీ, రాష్ట్రీయ ముఖ్య నగరాలలో నివసించడానికి అనుమతిస్తారనీ ఒక అధికార ప్రతినిధి నేడన్నాడు.

సింహళం ఎన్నికలు

భారత కార్మిక సంఘాల సమైక్యత

కొలంబో, డిసెంబర్ 23

సింహళం హోటలులో పని చేస్తున్న భారతీయ కార్మిక సంఘాలు, సింహళ కార్మిక కాంగ్రెస్ డెమోక్రటిక్ వర్కర్స్ కాంగ్రెస్ సంఘాలు రెండూ ఒకటిగా కలసి పోవడానికి నేడు అంగీకారం కుదిరినది.

రానున్న జనరల్ ఎన్నికలలో సింహళ డెమోక్రటిక్ కాంగ్రెస్ పోటీ చేయాలని కూడా వారు నిర్ణయించుకున్నారు. గుర్తింప బడిన 18 రాజకీయ పార్టీలలో యీడెమోక్రటిక్ కాంగ్రెస్ ఒకటి.

సింహళ పౌరులుగా నమోదయిన భారత ప్రజలకు ప్రత్యేక నియోజక వర్గాలు, పార్లమెంట్ లో సీట్ల రిజర్వేషను ఉంటుండేది. కాని యిటీవల జరిగిన రాజ్యాంగ సవరణతో ఆ అవకాశం పోయినది. సింహళ పౌరులుగా నమోదైన భారతీయులు యే నియోజక వర్గంలోనైనా నిలబడవచ్చు. సింహళంలో నమోదైన భారతీయులు లక్ష మంది మాత్రమే ఉన్నారు. చాలా మంది భారతీయులకు సింహళ పౌరసత్వం నిరాకరింప బడినది, సింహళ పౌరులుగా నమోదైన లక్ష మందిలో తేయాకు తోటల నియోజక వర్గాలలో కొద్ది మంది నివసిస్తున్నారు. మిగతా వారంతా అక్కడక్కడా దేశ మంతటా పరుచుకొని ఉన్నారు.

"ఎగిరే బస్సు"

మాస్కో: సోవియట్ దేశంలో రెండు ప్రొపెల్లర్ లతో కూడిన ఒక పాసింజర్ హెలికాప్టర్ "ఎగిరే బస్సు" నిర్మించబడింది. ఇది చాలా పెద్ద హెలికాప్టర్ విమానం. ఇవి ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో 8 మంది ప్రయాణికులు కూర్చొనవచ్చును. 20 నుండి 30 మంది కూర్చునడానికి వీలుండే నమూనాలు కూడా డిజైన్ చేయబడ్డాయి.

ఈ హెలికాప్టర్ లోపల ఎయిర్ కండిషనింగ్ గది వుంటుంది. లోపల ఎలాంటి శబ్దం వుండదు కాబట్టి ప్రయాణికులు మామూలుగా మాట్లాడుకోవచ్చును.

దీని కేబిన్ కు 8 పెద్ద కిటికీలున్నాయి. వాటిలోంచి ప్రయాణికులు అన్నివేపులా చూడవచ్చును.

ఈ హెలికాప్టర్ విమానం గంటకు 180 కిలో మీటర్ల వేగాన ఎగర గలదు. 4 టన్నుల బరువును మోసుకెళ్ల గలదు. దాని రేంజి 400 నుండి 1000 కిలో మీటర్లు. -టాస్.

పట్టణ ప్రాంతాలలో సమాజాభివృద్ధి కార్యక్రమాల గోష్ఠి

(1వ పేజీ తరువాయి)

సౌకర్యాలు లేకే మ్రగ్గుతున్న లక్షలాది గ్రామాలకన్నా బస్తీలు ఒక విధంగా ముందంజ వెయ్యనే వేశాయి. కాబట్టి ఆ దృష్ట్యా అలాంటి సమాజ వికాసం బస్తీలకు అనవసరమే అవుతుంది. సమాజ దృష్టియే బస్తీలలో లోపించింది. ప్రక్క యింటి వారెవరో కూడా తెలియని స్థితి పోయి, సామాజిక దృక్పథం అలవడటం బస్తీలలో యెంతో అవసరం. ఈ దృష్ట్యా సమాజ వికాసం బస్తీలలో చాలా లోపించిందనే అనవచ్చును."

బస్తీ సమాజానికి సంబంధించిన అనేక సమస్యలను సాకల్యంగా యీ విద్వద్గోష్ఠిలో చర్చించి, వివిధ సమస్యలకు సరియైన పరిష్కార మార్గములను సూచించాలని మంత్రిగారాశించారు

సందేశాలు

రాష్ట్రపతి

సాంఘిక సేవా కార్యక్రమాల యెడ శ్రద్ధాసక్తులు ద్విగుణీకృతం కావలసిన తరుణము వచ్చిందనీ, పౌర సౌకర్యాలు, సాంఘిక సదుపాయాల విషయంలో పల్లెలకన్నా బస్తీలు ముందంజ వేసి, అనుకూల స్థితిలో వున్నమాట వాస్తవమే అయినా, లభిస్తున్న సౌకర్యాలు, చేతనున్న సాధనసంపత్తిని, వస్తున్న అవకాశాలను సక్రమంగా వినియోగించుకోవాలనీ, ఈ కృషిలో సాంఘిక సేవా సంస్థలు నిర్వహించవలసిన పాత్ర చాలా ఉన్నదనీ రాష్ట్రపతి సందేశం పంపారు.

సాంఘిక సంక్షేమానికి సంబంధించి ప్రయోజనాత్మకమైన విద్వద్గోష్ఠులు ఏర్పాటు చేసి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ వారు ప్రయోజన కరమైన సేవ చేస్తున్నారని రాష్ట్రపతి ఆ సందేశంలో శ్లాఘించారు. ఈ గోష్ఠులు, సమావేశాలు దాటి కార్యాచరణ అనే మరుచటి దశకు తేరుకోవాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

ప్రధాని

మన బస్తీలు త్వరితవేగంగా పెరిగిపోతున్నాయి. కాని యీ నగర విస్తరణ క్రమబద్ధంగా లేదనీ, ఒక విధంగా వక్రీకరించిన మార్గానే బస్తీలు పెరుగుతున్నాయనీ అన్నారు. ఇలాంటి తరుణంలో బస్తీ సమాజ వికాస గోష్ఠులలో నగరాభివృద్ధిని క్రమబద్ధం చేసే విషయమై దృష్టిని కేంద్రీకరించి, బస్తీల సర్వతోముఖాభివృద్ధి, వికాసాలకు ఇలాంటి గోష్ఠులు మార్గం చూపాలని ప్రధాని నెహ్రూ ఆశించారు.

గవర్నర్ సచార్

సాంఘిక, ఆర్థిక దురాగతాలను తొలగించవలసిన గురుతర కార్యభారం మన మీద వున్నదనీ, బస్తీలలో, మురికి పేటలలోని హృదయ విదారక స్థితిగతులను తొలగించవలసిన భారం మనపై యెంతో వుందనీ గవర్నర్ భీమసేన్ సచార్ తమ సందేశంలో పేర్కొన్నారు.

నీలం సంజీవరెడ్డి

సరియైన, ఆరోగ్యకరమైన గృహ వసతి లేక, జనసమ్మర్దంతో క్రిక్కిరిసిపోయే బస్తీలలో జీవితం దుర్భరమై అనారోగ్య పరిస్థితులకు కారణ మౌతున్నదని, మురికి పేటల జీవితాని కి మూలమౌతున్నదనే అభిప్రాయం సర్వత్రా వున్నది. బస్తీ జీవితం అంటే యీ కష్టాలు తప్పవనుకోవడం భ్రమ. బస్తీల అభివృద్ధి క్రమబద్ధంగా, ప్రణాళికాయుతంగా జరిగితే, ఇలాంటి లోపాలు లేకుండా, దుర్భరమైన నేటి బస్తీ జీవిత కష్టాలను తొలగించుకోవచ్చునని తమ సందేశంలో శ్రీ నీలం సంజీవరెడ్డి పేర్కొన్నారు.

ఇరాన్-ఇరాక్ మధ్య ఉద్రిక్తత

సరిహద్దుపై ఉభయ దేశాల సేనల సమీకరణ

టెహరాన్, డిసెంబర్ 23

గత వారం ఇరాన్-ఇరాక్ సరిహద్దు ప్రాంతానికి తరలించిన టాంకులకు, భారీ ఫిరంగులకు మద్దతుగా ఇరాన్ నేడు జెట్ యుద్ధ విమానాలను రవాణా చేసినట్టు అబదాన్ నుంచి వచ్చిన అధికార వార్తలను వార్తలను బట్టి తెలుస్తున్నది.

అబదాన్ నూనె కేంద్రం వద్ద మూడు మైళ్ల వెడల్పు భూభాగం తమ దేశానికి చెందిన దని ఇరాక్ ప్రధాని జనరల్ కాశిం ప్రకటించటంతో ఇరాన్, ఇరాక్ దేశాల మధ్య ఉద్రిక్తత ప్రారంభమైనది.

ఇరాన్ సైనిక దళాధిపతి, సరిహద్దు దళాల అధిపతి, సైన్యం సభ్యులు సైనిక నౌకా, వైమానిక దళాలను తనిఖీచేసి ఎట్టి అవాంతరాన్నైనా ఎదుర్కోవలసిందిగా వారికి ఉత్తర్వులు జారీచేశారు

ఇరాన్ పట్ల ఇరాక్ ద్వేష పూరిత వైఖరికి నిరసనగా కువైట్ లో నిన్న 60 వేల మంది ఇరాన్ ప్రజలు ప్రదర్శనలు జరిపినట్టు అబదాన్ పత్రికలు వ్రాసినవి.

ఇరాన్ రాజధాని పత్రికలు జనరల్ కాశిం మతి చలించినదని, ఉభయ దేశాల మధ్య ప్రస్తుత ఉద్రిక్తతకు పూర్తి బాధ్యత ఆయనదేనని ప్రకటించినవి.

టెహరాన్ లోని అమెరికన్, బ్రిటిష్ రాయబారులు ఈ రోజున విదేశాంగ మంత్రిని కలుసుకొని ఈ పరిస్థితిపై చర్చలు జరిపారు.

అబదాన్ నుంచి వచ్చిన వార్తల ప్రకారం ఇరాక్ కూడా సరిహద్దు ప్రాంతంలో సేనలను సమీకరిస్తున్నదని, ఇప్పటికే భారీ ఆయుధాలు, మరతుపాకులు కల ఐదు బ్రిగేడులు ఆ ప్రాంతానికి తరలించ బడ్డాయని తెలుస్తున్నది.

హరిజన, గిరిజన హాస్టళ్లు

సమితులకు, పరిషత్తులకు అప్పగించ రాదని విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 24

ఆంధ్ర ప్రదేశ్ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల హాస్టల్ మేనేజర్ల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 21 వ తేదీన గాంధీ భవనంలో శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన జరిగింది. సుమారు 80 మంది సాంఘిక నిర్మాణ కార్యకర్తలు హాజరైనారు.

భారత ప్రభుత్వం వారు సరదు జాతుల సాంఘిక, ఆర్థిక, విద్యా విషయాల అభ్యున్నతికై ప్రత్యేక ప్రాతినిధ్యం ఇంకా పది సంవత్సరాలకు పొడిగించి నందుకు ఈ సభ వారు తమ కృతజ్ఞతను తెలియ జేశారు,

భారత రాజ్యాంగము 46 సూత్రము ప్రకారం హరిజన, గిరిజన, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు పైతరగతుల సంక్షేమ నిమిత్తం తగు ప్రత్యేక శ్రద్ధ వహించ వలసినదిగా హెచ్చరించారు.

శ్రీ వేముల కూర్మయ్య హరిజనోద్ధరణ 1922 వ సంవత్సరంలో ఏ విధంగా ప్రారంభమై, 1959 సంవత్సరం నాటికి జరుగుతూ వచ్చినది వివరించారు. సాంఘిక సంక్షేమం సేవా భావం కలిగినటువంటి సాంఘిక సేవకులు మాత్రమే చేయగలరు గాని, ఎంత మంచి ప్రవర్తన కలిగిన ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ సంఘ సేవ చేయ జాలరని చెప్పారు నిర్మాణ కార్యకర్తలు మాత్రమే సబ్సిడైజ్డ్ హాస్టల్స్ను నడుపగలరు గాని, సమితులు, జిల్లా పరిషత్తులు ఎంత మాత్రం నడుపజాలవు. వసతి గృహాలు సమితులకు, జిల్లా పరిషత్తులకు వొప్పజెప్ప గూడదని హెచ్చరించారు.

ప్రభుత్వమే సహాయం చేయబడు వసతి గృహములను సమితులకు, పరిషత్తులకునూ, వొప్పజెప్పుట ఆయా కులం వారికి సహాయం జరుగక పోగా హాని కలుగుతుందని ప్రకటిస్తూ, వసతి గృహాలు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారానే జరిగే ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

వసతి గృహములు, పాఠశాలలు, తదితర సంక్షేమ కార్యకలాపాలన్నీ, సంక్షేమ శాఖ ద్వారానే నడుపాలని సమితులకు, జిల్లాపరిషత్తులకు సాంఘిక సంక్షేమ విధులను వొప్పజెప్ప వద్దని ప్రభుత్వానికి నచ్చ జెప్పటానికి శాసన సభ్యులు ప్రాతినిధ్యం తీసుకు వెళ్ళాలని కోరనైనది.

శ్రీ వేముల కూర్మయ్య నాయకత్వాన రాయలసీమ వర్గం ముఖ్యమంత్రిని, తదితర సంబంధ మంత్రులను కలుసుకొని, మెమొరాండం సమర్పించారు.

పారిస్, డిసెంబర్ 24

ఫ్రాన్స్ లోని ప్రైవేట్ (కాథలిక్ లే అధిక సంఖ్యలో ఉన్నాయి) స్కూళ్ళకు ప్రభుత్వ సహాయాన్ని హెచ్చించటానికి ఉద్దేశించిన వివాదాస్పదమైన బిల్లును ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ నేడు ఆమోదించినది.

అఖిల భారత వ్యాయామ శిక్షణ శిబిరం

మంత్రి సుబ్బరాయన్ ప్రారంభోపన్యాసం

మద్రాస్, డిసెంబర్ 24

అఖిల భారత వ్యాయామ శిక్షణ శిబిరాన్ని కేంద్ర తంతి, తపాలా మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ నేడిక్కడ ప్రారంభించారు. ఈ శిబిరం 24 రోజుల పాటు వై. యం. సి. ఏ. వ్యాయామ కళాశాలలో నిర్వహింప బడుతుంది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 72 మందితో పాటు నేపాల్ నుంచి వచ్చిన ముగ్గురు ప్రతినిధులు కూడా యీశిబిరంలో శిక్షణ పొందుతారు

ఆట పాటలు, వ్యాయామం విషయంలో ఇటీవల ఇండియా వెనుకపడినోవటం, ముఖ్యంగా హాకీలో ఓటమికి గురికావడం పట్ల శ్రీ సుబ్బరాయన్ తీవ్ర ఆందోళన వ్యక్త పరిచారు.

మల్ల యుద్ధము, సాము, గరిడీల విషయంలో కూడా ఇండియా ప్రపంచ స్థాయినందుకోడానికి కృషి సల్పాలంటూ, స్పోర్ట్సు విషయంలో అమెరికాను సైతం అధిగమిస్తూ ముందంజ వేస్తున్న సోవియట్ రష్యాను పేర్కొన్నారు.

సాహిత్య ఎకాడమీ రచనలు పంపటానికి గడువు పొడిగింపు

హైద్రాబాద్, డిసెంబర్ 24

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య ఎకాడమీ ప్రకటించిన బహుమతుల కొరకు పుస్తకాలు పంపే చివరి తేదీ అనేక ఉత్తరాలు వ్రాసినందువలన డిసెంబర్ 31 నుండి జనవరి 15 వరకు పొడిగింప బడినది. బహుమతుల కొరకు పంపువారు రెండు వ్రాత ప్రతులు జనవరి 15లోగా పంపవలెను. ఆ తర్వాత పంపబడే ప్రతులు అంగీకరింపబడవు. బహుమతుల కొరకు నిర్ణయించిన విషయాలు: కీ. శే. కాశీనాథుని నాగేశ్వరరావు గారి జీవిత చరిత్ర. పందొమ్మిదవ శతాబ్దంలో తెలుగు వాఙ్మయము.

నాటక,సంగీత పోటీలు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 19

నాగర్ కర్నూల్ డివిజన్ నాటక, సంగీత పోటీలలో కొల్లాపూర్, నాగర్ కర్నూల్ హైస్కూల్ విద్యార్థి బృందాలు రెండిటిని జిల్లా పోటీలకు సెలెక్టు చేశారు. జిల్లా స్థాయిలో సంగీత, నాటక పోటీలు జనవరి రెండవ వారంలో జరుగుతాయి.

487 కోట్ల రుణ సహాయం వినియోగం

ఇండోర్, డిసెంబర్ 23

ప్రపంచ బ్యాంకుతో సహా వివిధ విదేశ సంస్థల నుంచి ఇంత వరకు సంపాదించిన 786 కోట్ల రుణంలో నుంచి 487.66 కోట్లు ప్రభుత్వం ఇదివరకే వాడు కొన్నదని కేంద్ర ఆర్థిక ఉపమంత్రిణి శ్రీమతి శారదేశ్వరినిస్తా నేడు వెల్లడించారు.

సిసిలీలో భూకంపం

కటానియా, (తూర్పుసిసిలీ) డిసెంబర్ 23

తూర్పు మధ్య సిసిలీ ప్రాంతంలో ఈరోజు ఉదయం భూకంపం వచ్చి అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. ప్రజలు బయపడి వీధులలోకి పరుగెత్తుకొని వచ్చారు. ఎవ్వరూ మరణించలేదు. ఈ భూకంపం తీవ్రమైనదని గ్రహవేధశాల అధికారులు అన్నారు.

నాగారం బ్లాకు ప్రభుత్వోపాధ్యాయ సంఘం

నాగారం, డిసెంబర్ 24

నాగారంబ్లాకు ప్రభుత్వోపాధ్యాయ సంఘ ఎన్నికలు 20 వ తేదీన శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినవి. శ్రీ పి. రాంరెడ్డి అధ్యక్షులుగా, శ్రీ యం. రాఘవాచార్యులు ఉపాధ్యక్షులుగా, శ్రీ బి. వీరరాఘవులు కార్యదర్శిగా, శ్రీ యం. కనకమల్లు సహాయ కార్యదర్శిగా, శ్రీ యం. కృష్ణమూర్తి కోశాధికారిగా ఎన్నికయ్యారు.

పాకిస్తాన్ కు సరిహద్దు గ్ర

గడియారము రూ.6 లకే



వైన్ సిస్టం వలన 15 జువల్సు గల, 5 సంవత్సరముల గ్యారంటీగల, చేతి గడియారంపొందండి. తపాలఖర్చు రు.1-25 అదనం. ఈ విధానం మా హనీమూన్ సెంటును ప్రచారం చేయడానికి ప్రవేశపెట్టితిమి. ఈవర్తతి మీకు నచ్చని యెడల డబ్బు వాపసు చేయబడును.

LONDON TRADING AGENCY, (Ah-3) Jullundur City.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

బేగంపేటలో సుమారు రు. 1.7 లక్షల ఖర్చుతో ఆఫీసర్స్ మెస్‌ను నిర్మించడానికి, ఎమ్.ఇ.ఎస్. లిస్టులో ఆప్రూవుచేయబడిన వారితో సహా అందరు కంట్రాక్టర్లనుంచి టెండర్లకు, కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్, ఫోర్ట్ సెయింట్ జార్జ్, మద్రాసు-9. వారు తీసుకుందురు. ఈ చిరునామాకు టెండరు డాక్యుమెంటుకై దరఖాస్తులను 1959 డిశంబర్ 30 వ తేదీ నాటికి పంపవలెను. ఎమ్. ఇ. ఎస్. లిస్టులో లేని కంట్రాక్టర్లు తమ దరఖాస్తులతో తమ అనుభవానికి, ఆర్థికస్తోమతులకు సంబంధించి వివరాలను, ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటును పంపాలి. DA-231 (25)

New Year ANDHRAPRADESH DIARY
WEEKLY ENGAGEMENT PAD
SREE RAMA BOOK DEPOT SECUNDERABAD.

నూతన సంవత్సర సందర్భంగా

గవర్నమెంట్ యు.పి. హోండిక్రాఫ్ట్స్

అబిడ్‌రోడ్, హైదరాబాద్ వారు

వస్త్రాలపై నూటికి 10 వంతుల రిబేటును ఇస్తున్నారు.

(1959 డిసెంబర్ 19 నుంచి 25 వరకు)

80 సంవత్సరాల నుంచి జగత్ప్రసిద్ధి గాంచిన

బాట్లివాలా ఏగ్ మిక్చర్

మాత్రలు

మలేరియాను తృటిలో మాయంచేయును

అన్ని మందుల దుకాణాలలో లభించును

—: సోల్ మాన్యుఫాక్చరర్స్ :—

డాక్టర్ హెచ్. ఎల్. బాట్లివాలా సన్స్ అండ్ కో, పోర్చుగీస్ చర్చ్‌వీధి, D.P.S. దాదర్, బొంబాయి-28.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్సు, ఎలెక్ట్రిషియన్సు లేక వైర్ మెన్ మరియు కంట్రాక్టర్సు 1958 వ సంవత్సరపు నిబంధనల ప్రకారము, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్, ఎలెక్ట్రిషియన్ మరియు వైర్ మెన్ల పర్మిట్లు ప్రతి సంవత్సరము డిసెంబర్ నెలాఖరు వరకు అమలులో ఉండును. వాటి యొక్క పరిమితిని తదుపరి సంవత్సరములకు పొడిగించు కొనవలయును. కాన పైన చెప్పిన పర్మిటు దారులందరు పర్మిట్ల పరిమితిని 1960 సంవత్సరముకు పొడిగించు కొనుటకు తమ దరఖాస్తులను 31-12-1959 లోగా యీ దిగువ చిరునామాకు చేరునట్లు పంపుకొన వలెను. దరఖాస్తులతో సహా తమ పర్మిట్లను, యీ దిగువ నుదహరించిన రుసుములను చెల్లించిన చలాను ఫారములను పంపవలెను.

పై తేదీ లోగా పంపని వారు యీ క్రింద నిర్దేశించిన అదనపు రుసుముతో సహా తమ దరఖాస్తులను జనవరి 31 వ తేదీ లోగా అందునట్లు పంపిన యెడల, ఆయా పర్మిట్ల యొక్క పరిమితులు పొడిగించ బడును.

పర్మిట్ల పరిమితిని పొడిగించుకొనుటకు రుసుము.	31-12-59 తర్వాత, 31-1-60 లోగా చేరు దరఖాస్తులపై విధింపబడు అదనపు రుసుము
అ. ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్లు రు. 5/-లు	రు. 5/-లు
ఆ. ఎలెక్ట్రిషియన్‌లు రు. 3/-లు	రు. 3/-లు
ఇ. వైర్ మెన్ రు. 2/-లు	రు. 2/-లు

పైన ఉదహరించిన రుసుములను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఏజెంటు లోనయినను ఈ దిగువ నీయబడిన ఖాతాకు జమకట్ట వలయును.

మేజర్ హెడ్:- XIII Other Taxes & Duties.
మైనర్ హెడ్:- 'B' Receipts from Electricity Duties.

31-1-1960 లోగా చేరని దరఖాస్తుదారుల యొక్క పర్మిట్ల పరిమితి అంతమై కొత్త పర్మిట్లు తీసికొనవలసి వచ్చును.

P. W. D. 259
జిల్లావిష్ట ఎడుట,
ఖైరతాబాద్,
హైద్రాబాద్.

చీఫ్ ఎలెక్ట్రికల్ యిన్‌స్పెక్టర్, మరియు సెక్రెటరీ, లైసెన్సింగ్ బోర్డు.

వేదాంత కవికి సత్కారం

హైద్రాబాద్, డిసెంబర్ 24

అడ్వకేట్ శ్రీ ఆర్. వెంకట సుబ్బారావు ఇంట్లో శ్రీ దువ్వూరి నరసరాజుగారి అధ్యక్షతన శ్రీ వేదాంత కవి తమ 'కల్పతరువు' (రామాయణము) కావ్య గానము చేశారు. సీతాస్వేచ్ఛార్థము కారడవులు తిరుగుచుండిన శ్రీరామ లక్ష్మణులను ఋష్యమూక పర్వతముపై తపస్సులో నున్న హనుమంతుడు సాక్షాత్కరింప జేసికొని వారి విషయములను తెలిసికొన్న ఘట్టమును, తరువాత సుగ్రీవ మైత్రి నడిపించిన ఘట్టమును, పిదప తమపై విశ్వాసము లేని వానరుల సమక్షములో శ్రీరామ లక్ష్మణులు ధనుర్విద్యా కౌశలము పరీక్షతో చూపించెడి సప్తతాళ భంజన ఘట్టమును కవితా వ్యవసాయముతో కవితా రీతులతో, ఉత్తేజ పూరితులై శ్రీ కవిగారు గానము చేసి సభికులనానంద పరిచారు.

శ్రీ దువ్వూరి నరసరాజు కవిగారిని ప్రశంసిస్తూ, కవిగారి వార్ధక్యంలో మునిగి తేలిన తర్వాత తమకు మాటలు పెగలడము లేదన్నారు. నీతి, రాజనీతి, సాంఘికాచారాలు, మతాచరణమున్నగు విషయములపై యెడ నెడ ఛలోక్తులతో సరస భరితమైన కావ్య గానము సభికులను తన్మయ పరచిందని శ్లాఘించారు.

శ్రీ ఆర్. వెంకట సుబ్బారావుగారు శ్రీ వేదాంత కవికి దుశ్శాలువలు, రూ. 116/- లు సమర్పించి సత్కరించారు. ఈ కావ్య గానమంతయు టేపు రికార్డు చేయబడినది.

సభకు ఆచార్య రంగా దంపతులు, శ్రీయుతులు రమణరావు, చల్లా రామారావు, ఆవుల సాంబశివరావు, డా॥ బి. రామరాజు, కస్తూరి శివప్రసాదరావు, రాజగోపాల నాయుడు, బి. యన్ కృష్ణ అయ్యంగారు, యశ్వంత సిన్హా, విద్వాన్ పరాయణం కృష్ణమూర్తి శాస్త్రి మున్నగు ప్రముఖులు విచ్చేశారు.

దేవరకదిరి బ్లాకు అభివృద్ధి పనులు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 20

ఈ సంవత్సరం దేవరకదిరి బ్లాకు అభివృద్ధి కార్యక్రమాల మొత్తం అంచనా రూ. 11,94,715 లు. ఇందులో మైనర్ ఇరిగేషన్ స్కీములకు రూ. 1,78,286 లు, రోడ్ల నిర్మాణానికి రూ. 4,21,000 లు, పశుగణాభివృద్ధికి రూ. 12,288లు కేటాయించారు.

ఇదిగాక ఆరోగ్య పథకాలకు రూ. 89,500 లు, విద్యకు రూ. 1,11,252లు, గ్రామ పరిశ్రమలకు రూ. 50,000లు, రైతులకు రుణ సహాయం క్రింద రూ. 2 40,000 లు కేటాయించారు.

ఈ బ్లాకు సమితి అధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి, శాసన సభ్యులు శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ గారలు సమితి గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల అవసరాలు తెలుసుకుంటూ, బ్లాకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా సహకారం లభింప జేయుటలో కృషి చేస్తున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పశుగణాభివృద్ధి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 19

వనపర్తి, మహబూబ్‌నగర్ పట్టణాలలో పశువుల ఆస్పత్రుల భవనాలు, ఇది గాక మరికల్లు, అమ్రాబాద్‌లలో రెండు వైద్యాలయాలు, మఖ్తల్, నాగర్‌కర్నూల్‌లలో రెండు స్థానిక పశు వైద్య కేంద్రాల నిర్మాణం మంజూరైనది. మిడ్జిలి గ్రామంలో పశు వైద్య ప్రథమ చికిత్స కేంద్రం కూడా మంజూరైనది.

ఈ సంవత్సరం జిల్లా పశు ప్రదర్శనం గద్వాలలో జరుగుతుంది. ముర్రే జాతి పశువులు,ఐదు ఒంగోలు ఆబోతులు యీ జిల్లాకు మంజూరయాయి.

రాజధాని వార్తలు

ఆంధ్రప్రదేశ్ డివిజనల్ అకౌంటెంట్సు అసోసియేషన్‌ను అకౌంటెంట్సు జనరల్ ఛటర్జీ బుధవారం ప్రారంభించారు నాగార్జునసాగర్ ఆర్థిక సలహాదారు శ్రీ కె. యన్. రావు కూడా సభలో ప్రసంగించారు సభ గాంధీభవనంలోని ప్రకాశం హాలులో జరిగింది. కొత్త సంవత్సరపు కార్యవర్గానికి శ్రీ పి. వి. సత్యనారాయణ అధ్యక్షులు, శ్రీ కె. సీతారామారావు ఉపాధ్యక్షులు, నరసింహులు, సత్యనారాయణ గారలు కార్యదర్శులు, అబ్దుల్ హసన్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

* * *

హైద్రాబాద్ మాజీ సైనిక సంఘానికి లెఫ్టినెంట్ కర్నల్ ఎ. క్. చైద్ అధ్యక్షులు, కర్నల్ సైంచార్, లెఫ్టినెంట్ కర్నల్ సర్దారాలీమిర్జా గారలు ఉపాధ్యక్షులు, హుస్సేన్ ఖాన్, అబ్దుల్ జబ్బార్ ఖాన్, అబ్దుల్ హమీద్ ఖాన్ గారలు కార్యదర్శులు, మహమ్మద్ గౌస్ కోశాధికారిగా వచ్చే సంవత్సరానికి కార్య నిర్వాహకులుగా ఎన్నికయ్యారు.

o o o

అఖిల భారత దంత వైద్యుల మహాసభ సుల్తాన్‌బజార్ వైద్య సంఘం హాలులో జనవరి 3,4,5 తేదులలో జరుగుతుంది. గవర్నర్ సచార్ అధ్యక్షత వహిస్తారు.

* * *

హైకోర్టు జడ్జి శ్రీ సి. సంజీవరావు నాయుడు అధ్యక్షతన రవీంద్ర కళామందిరం ద్వితీయ వార్షికోత్సవం గత 19 వ తేదీన రాంకోటిలోని సరోజినీ నాయుడు హాలులో జరిగింది. శ్రీయుతులు పైడి లక్ష్మయ్యగారు సభలో ప్రసంగించారు శ్రీ దాశరథి రచించిన మహోదయం, కాళిదాసు నాటిక ప్రదర్శనలు జరిగాయి.

గ్రామ సేవికల గోష్ఠి

హైద్రాబాద్, డిసెంబర్ 24

ఆంధ్ర జిల్లాలలో పని చేస్తున్న గ్రామ సేవికల గోష్ఠి జనవరి 4 తేదీ సామర్లకోటలో జరుగుతుంది. ఈ గోష్ఠిని రాష్ట్ర డెవలప్‌మెంటు కమీషనర్ అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ ప్రారంభిస్తారు. 8 తేదీ వరకు యీ గోష్ఠి జరుగుతుంది.

తెలంగాణా ప్రాంతీయ గ్రామ సేవికల గోష్ఠి డిసెంబర్ 9 నుండి 11 వరకు రాజేంద్ర నగర్‌లో జరిగింది.

భారతీయ విజ్ఞాన సమితి

నిజామాబాద్, డిసెంబర్ 24

భారతీయ విజ్ఞాన సమితి సర్వసభ్య సమావేశం గత ఆదివారం సాయంకాలం సంస్కృత పాఠశాలలో జరిగినది. శ్రీ వెల్దుర్తి మాణిక్యారావు అధ్యక్షతన ఎన్నికలు జరిగి ఈ క్రింది కార్యవర్గం పక్షగ్రీవంగా ఎన్నుకొనబడినది:

అధ్యక్షులు: శ్రీ పార్థి పెద్దరాములు, ఉపాధ్యక్షులు: దోర్బల విశ్వనాథశర్మ, కార్యదర్శి: టి.నరసింహం, సంయుక్త కార్యదర్శి: పి. వెంకటప్పయ్య, కోశాధ్యక్షులు:ధనపాల వెంకటేశం గుప్త.

తిమ్మాపురం గ్రామ సహాయకుల శిక్షణ కేంద్రం

ఆదిలాబాద్, డిసెంబర్ 24

మథోల్ సమితి తిమ్మాపురం గ్రామంలో గత ఆదివారంనుండి మూడు రోజులు గ్రామ సహాయకుల శిక్షణ కేంద్రం నిర్వహింప బడినది. శ్రీరంగారావు పల్సీకర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అధికార వికేంద్రీకరణం అనంతరం యిలాంటి గ్రామ సహాయకుల శిక్షణ కేంద్రాలత్యంత ప్రాధాన్యం వహించాయంటూ వీలైనన్ని ప్రాంతాలలో ఎక్కువగా యిలాంటి శిక్షణ కేంద్రాలు నిర్వహించి, నిర్మాణ కార్యక్రమాలకు ప్రజా సహకారాన్ని సంపాదించాలని శ్రీ రంగారావు అన్నారు.

డి. టి. ఆర్. మిల్స్ కార్మిక సంఘం

స్వతంత్రంగా వ్యవహరించడానికి నిర్ణయం

హైద్రాబాద్, డిసెంబర్ 24

డి. టి. ఆర్. మిల్లు వర్కర్స్ యూనియన్ వారు ఐ. ఎన్. టి. యు. సి. తో సంబంధాలు త్రెంచుకొని, స్వతంత్ర కార్మిక సంస్థగా వ్యవహరించడానికి తీర్మానించినది. రెండు రోజుల పాటు జరిగిన యీ కార్మిక సంఘసమావేశాన్ని కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభించారు.

సమావేశంలో 12 హంశాల కోర్కెల ప్రణాళికను ఆమోదిస్తూ ఒక తీర్మానము చేశారు. ఆహార పదార్థాల ధరలు తగ్గించడానికి చర్యలుతీసుకోవాలనీ, అందాకా నిజమైన చవుక ధర దుకాణాలు ప్రారంభించాలనీ, మిల్లులోని అన్ని కార్మిక సంఘాలు కలసి ఒకే సంఘంగా ఏర్పడాలనీ తీర్మానించారు.

సమావేశానికి శ్రీ యస్. మాణిక్యం అధ్యక్షత వహించారు. 165మంది కార్మిక ప్రతినిధులు, 25 మంది సౌహార్ద్ర ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

అలహాబాద్, డిసెంబర్ 23

ప్రస్తుతం నైనీ సెంట్రల్ జైలులో నిర్బంధించబడి ఉన్న అలహాబాద్ యూనివర్శిటీ విద్యార్థి ప్రభాకర్ నాథ్ ద్వివేది పెట్టుకొన్న ఒక హేబియస్ కార్పస్ పిటిషన్‌ను పురస్కరించుకొని అలహాబాద్ హైకోర్టు నేడు ఆయనను విడుదల చేసింది

* * *

మద్రాస్, డిసెంబర్ 21

పటాస్కర్ నివేదిక ప్రాతిపదికగా పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్ర, మద్రాస్ సరిహద్దు గ్రామాల మార్పిడి చట్టం జనవరి 1 వ తేదీ నుండి అమలులోనికి వచ్చేట్లు చూడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని మద్రాస్ ప్రభుత్వం కోరదలచినట్లు తెలుస్తున్నది.

o o o

హెల్సింకీ, డిసెంబర్ 23

ఇజ్రాయిల్‌కు సరుకులు తీసుకొని పోతున్న ఫిన్నిష్ నౌకలు సూయజ్ కాలువ గుండా పోగూడదని ఐక్య అరబ్ రిపబ్లిక్ నిషేధించిన కారణంగా తన దేశంలోని రేవులలో ఉన్న అరబ్ రిపబ్లిక్ ఓడలను బహిష్కరించటానికి ఫిన్నిష్ రేవు కార్మికుల సంఘం నేడు నిర్ణయించినది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర. ఫోన్: నెం. 4255

గురువారం, 24-12-59

సన్న బియ్యము	75-0-0	88-0-0
,,	62-0-0	66-0-0
దొడ్డుబియ్యము	56-8-0	58-4-0
అక్కుల్లు బి॥	56-0-0	57-0-0
19నెం. బియ్యము	57-4-0	59-4-0
24నెం. బి॥	77-0-0	78-0-0
యస్. కె. కె. బి॥	74-0-0	75-0-0
ఢిల్లీఖోగాలు బి॥	72-0-0	78-0-0
తెల్ల జొన్నలు	50-0-0	54-0-0
చట్టి ,,	39-12-0	42-0-0
పచ్చ ,,	38-8-0	40-12-0
పసుపు	118-0-0	—
ఎర్రకందులు చి॥	39-0-0	48-0-0
పెసలు	48-0-0	48-12-0
మినుములు	50-0-0	53-10-0
శనగలు	45-0-0	46-8-0
ఉలవలు	30-0-0	32-0-0
బెల్లము	53-0-0	58-0-0
మిర్చి	160-0-0	245-0-0
చింతపండు	180-0-0	220-0-0
ఉల్లిగడ్డ	25-0-0	29-0-0
గోధుమలు	85-0-0	95-0-0
మక్కగోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	55-0-0	57-0-0
నువ్వులు	95-0-0	105-0-0
ఇలాతివలుకు చి॥	65-0-0	66-0-0
ఇలాతివలుకు పె॥	88-0-0	90-0-0
ఆముదాలు	68-0-0	—
పత్తిగింజలు	38-0-0	44-0-0
నూనె	17-4-0	—
కందిపప్పు పె॥	70-0-0	80-0-0
కందిపప్పు చి॥	60-0-0	69-0-0
మినప పప్పు	68-0-0	71-0-0
పెసర పప్పు	68-0-0	71-0-0
శనగ పప్పు	48-0-0	53-0-0
సిరిశనగ పప్పు	75-0-0	78-0-0
లంక పప్పు	46-0-0	—
ధనియాలు	82-8-0	105-0-0
ఇలాతికాయ	63-0-0	67-8-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు

సిద్ధిఅంబర్ బజార్, హైద్రాబాద్-ద.

తేజావు బంగారం	125-25
కిసాన్ మార్క్ బిళ్లలు	125-50
వెండి తు॥ 100 కి	210-00
వెండి తు॥ 1 కి	2-11
సవరన్	81-00

కొత్తరకం కేమోఫ్లారియల్

మార్కెట్‌లో ఉన్నది. బేటన్ బ్రాండ్ నమూనా డి. ఎస్, ఎన్. 99737 నెంబరులో నమోదు చేయబడింది. క్లియర్ టోన్‌కు, ఎక్కువ వాల్యూముకు వీలుగా ఆకర్షణీయమైన డిజైన్లలో తయారు చేయబడినవి. సులభంగా అమర్చుకోవచ్చును. ప్రతిచోట దొరుకును.

మాస్టర్ ఎయిరోరిసిప్టర్ మాన్యుఫాక్చరింగ్ కం, 118, ఆలీ ఉమర్ స్ట్రీట్, ఫైధోని, బొంబాయి-8.

పండిత డి.గోపాలాచార్యులవారి

జీవామృతం



ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు.17

5 వ దిగ్విజయ సంయుక్త వారం!

నేడు నుంచి: అలంకార్ లో-(సికింద్రాబాద్)

వై.టి.యు. బారియా ఫిల్మ్స్‌వారి

ఓ తేరా క్యా కహనా

చిత్ర, మహమూద్, భగవాన్, హెలెన్, కమ్మో

రాయల్ హైద్రాబాద్ | కృష్ణ హైద్రాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

[Trupix] — మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ —

నేడు మ. 3-30 గంటలకు మ్యాటినీతో విడుదల!

ఈగల్ ఫిల్మ్స్ వారి

ఉజాలా

షమ్మీకపూర్, మాలాసిన్హా, రాజ్‌కుమార్, కుమ్‌కుమ్,

దర్శకుడు; నరేష్ సైగల్ సంగీతం: శంకర్ జైకిషన్స్.

జియాటాకీస్-మల్లేపల్లి

[Trupix] — మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ —

8 వ దిగ్విజయ సంయుక్త వారం!

ఎమ్. ఏ. వి. పిక్చర్స్ వారి

ఆలుమగలు

జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

షీష్‌మహల్ అమీర్‌పేట | సెలెక్ట్ బోలారం | రామా వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) — ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్ —

5 వ దిగ్విజయ సంయుక్త వారం!

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం

(కొన్ని దృశ్యాలు గేవాకలర్‌లో)

గిరిజ, మహిపాల్. పాల్‌శర్మ, బి. ఎమ్. వ్యాస్, కృష్ణకుమారి

ప్రభాత్ హైదరాబాద్ | లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 3-00, 6-30, 9-30

[Nima] —చిత్ర రిలీజ్—

3 వ దిగ్విజయ సంయుక్త వారం!

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి

మహిషాసుర మర్దని

జానకి, సంధ్య, సూర్యకళ, నాగయ్య, కుచలకుమారి, రాజనాల, రాజ్‌కుమార్, ఉదయకుమార్,

ప్యారడైజ్ సికింద్రాబాద్ | తర్వాత చిత్రం: రామా వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-45

(Nima) — నవయుగ రిలీజ్ —

7వ దిగ్విజయ సంయుక్త వారం!

రీగల్ హైదరాబాద్ | జియా హనుమకొండ | ప్రేమ్ నల్లగొండ

విరళ్ ప్రొడక్షన్స్‌వారి

పెళ్లిమీదపెళ్లి

నిర్మాత దర్శకుడు జి. విరళ ఆచార్య

సంగీతం రాజన్-నాగేంద్ర- రచన. జి. కృష్ణమూర్తి

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30 - ఈస్ట్ ఇండియా రిలీజ్ -

నేడే చూడండి! నేడే చూడండి!!

సెసిల్ బి. డి. మిల్లీ సమర్పించు

ది వెస్ కమాండ్‌మెంట్స్

టెక్నికలర్ - ప్యారమౌంట్ పిక్చర్ - విస్టావిజన్

దర్శకత్వం: సెసిల్ బి. డి. మిల్లీ

3 వ దిగ్విజయ వారం!

దీపక్ - హైదరాబాద్. ఫోన్ నెం: 2897 నేడు 3 ఆటలు: ఉ॥ 10-30, సా॥ 5-00, 9-15.

రేట్లు: బాక్స్ 3-50, రిజర్వ్డ్ 3-00, స్పెషల్ 2-50, మొదటి తరగతి 1-30, రెండవ తరగతి 0-78.

స్త్రీలకు: మొదటి తరగతి 1-80, రెండవ తరగతి 0-90.

కాంప్లిమెంటరీలు చెల్లవు

5 వ దిగ్విజయ సంయుక్త వారం!

ఆల్ ఇండియా పిక్చర్స్ వారి

జవానీకి హవా



వైజయంతీమాల, ప్రదీప్‌కుమార్, పూర్ణిమ, హెలన్, రాజ్ మెహరా, అన్వర్ హుసేన్, పద్మి, జానీవాకర్.

దర్శకుడు: ఎమ్. సాదిక్ సంగీతం: రవి

అశోక్ హైద్రాబాద్ | మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30.

[Trupix] - విజయ రిలీజ్ -

సనత్‌నగర్ యిండస్ట్రియల్ ఎస్టేటులో చిన్న మొత్తముల పరిశ్రమల కొరకు బి. మరియు సి. రకపు ఫ్యాక్టరీ యూనిట్ల నిర్మాణమునకు.

వ. నెం.	పని పేరు	గ్రూపు నెం॥	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు పద్ధతి	బయానా సొమ్ము 2 1/2% ప్రకారము, చాలాను రూపమున మాత్రమే	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు తీసుకొనబడు ఆఖరు తేదీ	టెండరు తెరువబడు తేదీ	టెండరు ఫారములు అమ్మబడు తేదీలు	టెండరు ఫారము ఖరీదు
1.	'బి' టైపు ఫ్యాక్టరీ 2 యూనిట్లు	1.	రూ.49,300/-	పీస్ వర్కు నెం-2	రూ.1232.00	4 నెలలు	4-1-1960 సా. 3-30 గం॥లకు	4-1-1960 సా॥ 4 గంటలకు	15-12-59 నుంచి 30-12-59	6-75
2.	'బి' టైపు ఫ్యాక్టరీ 2 యూనిట్లు	2.	,, 49,300/-	పీస్ వర్కు నెం-2	,, 1232.00	4 నెలలు	డిటో	డిటో	15-12-59 నుంచి 30-12-59	6-75
3.	'బి' టైపు ఫ్యాక్టరీ 2 యూనిట్లు	3.	,, 49,300/-	పీస్ వర్కు నెం-2	,, 1232.00	4 నెలలు	డిటో	డిటో	15-12-59 నుంచి 30-12-59	6-75
4.	'సి' టైపు ఫ్యాక్టరీ 3 యూనిట్లు	4.	,, 40,320/-	పీస్ వర్కు నెం-2	,, 1008.00	4 నెలలు	డిటో	డిటో	15-12-59 నుంచి 30-12-59	6-00
5.	'సి' టైపు ఫ్యాక్టరీ 3 యూనిట్లు	5.	,, 40,320/-	పీస్ వర్కు నెం-2	,, 1008.00	4 నెలలు	డిటో	డిటో	15-12-59 నుంచి 30-12-59	6-00

టి. వీరనాథ్‌రాయ్,

సూపరింటెండింగ్ యింజనీర్, హెడ్‌క్వార్టర్సు సర్కిల్, పి. డబ్ల్యు. డి. హైద్రాబాద్-ద.

శ్రీ బి. యస్. మూర్తి పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి 27 తేదీ విజయవాడ, రాజమండ్రి, 28 తేదీ ఏలూరు పర్యటించి, 29 రాత్రి విజయవాడలో బసచేసి 30-31 హైద్రాబాద్‌లో ఉంటారు. 31 మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వెళ్తారు.

రాజమండ్రి ఆర్ట్స్ కాలేజి శతవార్షిక ఉత్సవాలు

రాజమండ్రి, డిసెంబర్ 24

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల శతవార్షిక ఉత్సవాలు మొదట ప్రకటించినట్లు కాక జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో జరుగుతాయి. ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించనున్న ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సౌలభ్యం నిమిత్తం ఈ మార్పు చేయబడింది.

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం

31-12-1959 వరకు మాత్రమే

గడువు సమీపించుచున్నది, త్వరపడి కావలసిన సరుకును ఖరీదు చేసి లాభం పొందండి.

తగ్గింపు నూటికి 6 1/4 మొదలు 37 1/2 వరకు

అన్ని రకముల కంచి, బనారసు, బెంగుళూరు, మైసూరు పట్టు చీరలపైన

బి. వెంకయ్య

(B. VENKIAH)

కింగ్స్‌వే, సికిందరాబాద్. ఫోన్: 6648

[Lakshmi & Co]

నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు మ్యాటినీతో ప్రారంభం!

కమల్ టాకీస్‌లో - హైదరాబాద్

నల్లపరెడ్డి బ్రదర్స్ వారి

పెద్ద కోడలు

ఎన్. వి. రంగారావు, సూర్యకళ, పండరీబాయి, రీటా, మైనావతి, బాలాజి, టి. ఆర్. రామచంద్రన్, ప్రమీలా.

ఇప్పుడు 5 వ సంయుక్త వారం నడుస్తోంది!

రాహత్ మహల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-45, 6-15, 9-45

(Trupix) — సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్ —

పద్మశ్రీ పిక్చర్స్ వారు సమర్పించు మహోజ్వల పౌరాణిక చిత్రం

శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (బాలాజీ)

నటీనటులు: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగయ్య, ఎస్. వరలక్ష్మి, గుమ్మడి, జానకి, నూరిబాబు, శాంతకుమారి.

సంగీతం పెండ్యాల — నిర్మాత బి. వెంకటేశ్వరం బి. ఏ., — దర్శకుడు పి. పుల్లయ్య బి. ఏ.,

1960 జనవరి 9 వ తేదీన విడుదల!

[Trupix] — ఈస్ట్ ఇండియా రిలీజ్ —

దేశ రక్షణ పట్ల ప్రజల శ్రద్ధ

ఇటీవల సంఘటనల వల్ల అధికమైనదని కృష్ణమీనన్ ప్రకటన

బెంగుళూర్, డిసెంబర్ 24

ఒక పొరుగు దేశం మూర్ఖపు చర్యల ఫలితంగా భారతదేశం రక్షణ విషయాలపట్ల అధికమైన ఆసక్తిని ప్రదర్శించడం జరుగుతున్నదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు. ఇటువంటి ఆసక్తి మనకు ఇంతకుముందు లేకపోయినా ఇతరులు మనకు బోధిస్తారని కూడా ఆయన అన్నారు.

జలహళ్ళిలోని భారత ఎలక్ట్రానిక్ కర్మాగారం తయారు చేసిన కొన్ని రక్షణ ఉపకరణాలకు ఆయన ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పై విధముగా అన్నారు ఈ కర్మాగారం సాధిస్తున్న అభివృద్ధికి ఆయన సంతృప్తి ప్రకటించారు. కొన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రైవేటు ఉత్పత్తిదారులు ఉత్పత్తి చెయ్యడానికి ప్రభుత్వం వ్యతిరేకి కాదనీ, అయితే రక్షణ పరికరాల విషయం ఎవరికీ గుత్తాధికారాలు ఉండడం కూడదనీ ఆయన అన్నారు.

సామాన్య ప్రజలకు ఉపయోగించే చౌక రేడియో సెట్ల ఉత్పత్తిని కూడా చేపట్టమని ఆయన కర్మాగార నిర్వాహకులను కోరారు. ఈ కర్మాగారంలో మేనేజిమెంట్‌కు, కార్మికులకు సత్సంబంధాలు ఉన్నందుకు ఆయన హర్షాన్ని వెలిబుచ్చారు.

ఈ కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలిగా మాట్లాడుతూ ఈ కర్మాగారం క్రమాభివృద్ధిని సాధిస్తున్నదనీ, ఉత్పత్తులు కోటి రూపాయలకు మించాయనీ అన్నారు.

హిందూస్తాన్ విమాన కర్మాగారం కార్మికులకు నిర్మించిన 800 ఇళ్లకు కూడా శ్రీ మీనన్ ప్రారంభోత్సవం జరిపారు. అచ్చట ప్రజలనుద్దేశించి దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యడం అత్యవసరమనీ, వ్యవసాయంపై ఆధార పడిన వారిలో నూటికి 50 మందినైనా ఆ రంగం నుంచి ఇతర రంగాలకు మళ్లించాలనీ ఆయనఅన్నారు గత రెండు సంవత్సరాలలోనూ దేశంలో రక్షణ పరికరాలఉత్పత్తి 120శాతం పెరిగిందని ఆయన అన్నారు.

జోగిపేట వీధి నాటకశాల

మెదక్, డిసెంబర్ 23

జోగిపేటలో పంచాయతీ సమితి వారు నిర్మించిన వీధి నాటక శాలకు మంత్రి భగవంతరావు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షు, ఉపాధ్యక్షులు, సమితి అధ్యక్షు, ఉపాధ్యక్షులు, జిల్లా కలెక్టర్, తదితర ప్రముఖులు యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ నేతి సుబ్రహ్మణ్యం మృతి

హైద్రాబాద్, డిసెంబర్ 24

ప్రముఖ న్యాయవాది నేతి సుబ్రహ్మణ్యం గారు నిన్నటిదినం ఢిల్లీలో, లోక్ సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ గృహంలో హృద్రోగం వల్ల ఆకస్మికంగా మరణించారు.

నేతి సుబ్రహ్మణ్యంగారి వయస్సు 58 సంవత్సరాలు. సుప్రీంకోర్టు పనిమీద ఆయన ఢిల్లీ వెళ్ళటం జరిగింది.

శ్రీ సుబ్రహ్మణ్యం పచ్చయప్ప కళాశాలలోనూ, మద్రాస్ విశ్వ విద్యాలయంలోనూ ఉన్నత విద్యాభ్యాసం చేసారు. మద్రాస్‌లో కేసరి హైస్కూల్ సంస్థాపకులలో ఒకరై కొంత కాలం కార్యదర్శిగా పని చేసారు. ఆంధ్ర, మద్రాస్ హైకోర్టు న్యాయవాది సంఘాలలో ఆయన చాలా కాలం సభ్యులు. ఆంధ్ర విశ్వ విద్యాలయ సెనేట్‌లో కూడా ఆయన కొంత కాలం సభ్యులుగా ఉన్నారు.

ఆయనకు తల్లి, భార్య, ఇద్దరుపిల్లలు ఉన్నారు.

హైస్కూలులో చదువుకుంటున్న రోజుల నుంచి జాతీయ ఉద్యమాలతో ఆయనకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ ఉమామహేశ్వరంగారు శ్రీ సుబ్రహ్మణ్యంగారి మృతిని ప్రస్తావించి సంతాపం ప్రకటించారు. ఆయన మృతిపట్ల సంతాప సూచకంగా కోర్టు వారు రెండు నిమిషాలు మౌనం వహించారు.

శ్రీ రాణేంద్రనాథ్ ఛటోపాధ్యాయ మృతి

హైద్రాబాద్, డిసెంబర్ 24

డాక్టర్ జయసూర్య మేనమామ, సరోజిని నాయుడు చిన్న తమ్ముడు రాణేంద్రనాథ్ ఛటోపాధ్యాయ నేటి తెల్లవారు ఝామున 4-30 లకు ఉస్మానియా ఆసుపత్రిలో మరణించారు. హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ కంటె ఈయన పెద్ద. ఈయన వయస్సు 64 సంవత్సరాలు.

దలైలామా తిరుచిరాపల్లి ఆగమనం

తిరుచిరాపల్లి, డిసెంబర్ 23

దక్షిణ దేశ యాత్ర చేస్తున్న దలైలామా నేడు మధుర నుంచి ఇక్కడికి వచ్చారు. రైల్వే స్టేషన్‌లో జిల్లా అధికారులు ఆయనను ఆహ్వానించారు.

నెహ్రూ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

టప్పుడు వారికంటే గొప్ప వ్యక్తి పలికాక వారి పట్ల సానుభూతి గలిగిన తోటి వ్యక్తి పలె వ్యవహరించడం సరైన పద్ధతి అని ప్రధాని అన్నారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం విశిష్టమైన లక్ష్యాన్ని సాధిస్తూ, సాధారణ లక్ష్యాన్ని విస్మరించరాదని ఆయన హెచ్చరించారు. సాధారణ లక్ష్యాన్ని విస్మరిస్తే జాతీయ జీవితంతో సంబంధం తెగిపోతుందనీ, ఈ ప్రత్యేక లక్ష్యాన్ని సాధారణ లక్ష్యంతో కలగాపులగం చేస్తే ప్రత్యేకత నశిస్తుందనీ ఆయన హెచ్చరించారు.

గురుదేవులు నొక్కి వక్కాణించినట్లు జాతీయ జీవన విధానానికి సంఘం దూరం కావడం కంటె ఘోర ప్రమాదం మరొకటి ఉండదనిఆయన చెప్పారు. ఈ ప్రధాన ధ్యేయాన్ని విస్మరించకుండా ఆధునిక పరిణామాలకు జీవిత విధానాన్ని అనుగుణంగా మలచు కొనడం అవసరమని కూడా ప్రధాని హెచ్చరించారు.

ఈ స్నాతకోత్సవంలో 172 మంది విద్యార్థులు పట్టాలను స్వీకరించారు.

విశ్వభారతి ప్రత్యేకతనూ, ప్రాశస్త్యాన్ని ఉద్గడిస్తూ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఒక సందేశాన్ని పంపించారు. ఈ విశ్వవిద్యాలయం ఉపాచార్యులు శ్రీ యస్. ఆర్. దాస్ ప్రసంగించారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukarramjahi Road, Hyderabad.

శ్రీ పగ నాగుపాము పగకంటె విషతుల్యం. అనుగ్రహం వచ్చినా- ఆగ్రహం వచ్చినా హద్దులుండవు.... ఖడ్గం చేపరించి అసమాన సాహస కృత్యాలను జరిపిన ఒక వీరనారి గాథ....



సాగర్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

నేడు మధ్యాహ్నం 2-30 లకు బ్రహ్మాండమైన విడుదల!

భగవంతుని బిడ్డలైన మానవకోటిలో భగవద్భక్తిని వ్యాపింపజేయటానికి భగవంతుని దూతగా వచ్చిన భక్తుని గాథ.....శ్రవణానందకరమైన సంగీతంతోను, మనోరంజక నృత్యాలతోను నిండిన ఉత్తమ చిత్రం



నటీనటులు: ఎన్. వి. రంగారావు, శ్రీరంజని, శాంతకుమారి, కాంతారావు, పెరుమాళ్లు, ఏ. వి. సుబ్బారావు, రఘురామయ్య

చిత్ర-సికిందరాబాద్ — తదుపరి మార్పు కమల్-హైదరాబాద్

(TRUPIX) — -- మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ --